భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

నెల రోజుల ఉపవాస దీక్షలు అనంతరం నియోజక వర్గాల్లోని అన్నిచోట్ల రంజాన్ వేడుకలను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని మసీద్‌లు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు, నమాజ్‌లు చేశారు. ముస్లిం మత పెద్దలు ఖురాన్‌ను బోధించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. రంజాన్ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు నమాజ్‌కు హాజరయ్యారు. పలువురి ఇళ్లలోని సేమియా విందుకు హాజరయ్యారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేట: ఈద్గాలో సందేశం ఇస్తున్న మత గురువు జాకీర్, పాల్గొన్న ముస్లింలు



మణుగూరురూరల్: ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న విప్ రేగా



భద్రాచలంటౌన్: ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య



అశ్వారావుపేటరూరల్: నమాజ్ చేస్తున్న ముస్లింలు



మణుగూరురూరల్: ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అన్నపురెడ్డిపల్లి: స్థానిక మసీద్‌లో నమాజ్ చేస్తున్న ముస్లింలు



అశ్వాపురం: అమ్మగారిపల్లిలో..



బూర్గంపాడు: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



దుమ్ముగూడెం: శుభాకాంక్షలు చెబుతున్న సీఐ దోమల రమేష్



చంద్రుగొండ: ఈద్గా వద్ద..



చర్లలో..



గుండాల: ఆళ్లపల్లిలోని ఈద్గాలో..



కరకగూడెం: ఆలింగనం చేసుకుంటున్న యువత

క్లుప్తంగా

రెండో రోజు కొనసాగిన 'ముస్కాన్' పరిశీలన

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో లక్ష్య, ముస్కాన్ పథకాలకు సంబంధించి నిపుణుల బృందం పరిశీలన శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా నిపుణులు డాక్టర్ జనెయిక స్వెట్, సంజులత భార్గవ పిల్లల విభాగంతో పాటు ప్రసవాల వార్డులను పరిశీలించారు. మాత శిశు సంరక్షణ కోసం వైద్య పరంగా ఎటువంటి రక్షణ చర్యలు చేపడుతున్నారనే విషయంపై పరిశీలించారు. ఆస్పత్రికి ప్రతి రోజు వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు, రోగుల వివరాల నమోదుపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల పాటు కొనసాగిన నిపుణుల బృందం ఆస్పత్రిలో ప్రతి విషయాన్నీ పరిశీలించి నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, ఆర్‌ఎంఓ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విప్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

అశ్వాపురం: మండల పరిధిలోని కల్యాణపురం గ్రామంలో పర్యటిస్తున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును శనివారం వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మే 11న జరిగే తన కుమారుడు వివాహ వేడుకకు హాజరు కావాలని మదన్‌లాల్ రేగాకు వివాహ పత్రికను అందజేశారు.

ప్రతిభా పురస్కారాలు

బూర్గంపాడు: సారపాకలోని బ్రిలియంట్‌లో స్కూల్ విద్యార్థులకు ఎల్‌ఐసీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించారు. శనివారం సారపాకలో జరిగిన కార్యక్రమంలో చదువుల్లో ప్రతిభ కనబరిచిన ఎం సాత్విక, రోహిత్‌రెడ్డి, భవ్యశ్రీ, నవనీత్‌కుమార్, సీహెచ్ దుర్గాభవాలకు జీవిత బీమా సంస్థల డివిజనల్ మేనేజర్ విశ్వేశ్వరరావు ప్రతిభా పురస్కారాలను అందించారు. బ్రిలియంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బి.నాగేశ్వరరావు, ఎల్‌ఐసీ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరమ్మతులు ప్రారంభం

అశ్వాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉండి నిరుపయోగంగా ఉండటంతో మరమ్మతులకు భారజల కర్మాగారం జీఎం కేవీ.థాతే చొరవతో శనివారం మరమ్మతుల పనులు ప్రారంభించారు. కళాశాలలో సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. కళాశాల భవనం శిథిలావస్థలో ఉండి, తొమ్మిది మరుగుదొడ్లు అధ్వానంగా, నిరుపయోగంగా ఉన్నాయి. తరగతి గదుల్లో గ్రానైట్ బండలు సరిగా లేవు. తాగునీటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితులను ప్రిన్సిపల్ సత్యప్రకాష్ టీఎస్‌టీయూసీ నాయకుడు కూరపాటి శ్రీనివాసరావు భారజల కర్మాగారం జీఎంను కలిసి విన్నవించారు. స్పందించిన జీఎం కళాశాలలో మరుగుదొడ్ల మరమ్మతుల పనులు చేపట్టేందుకు పనులు ప్రారంభించారు. సమస్యలపై తక్షణమే స్పందించిన జీఎంకు ప్రిన్సిపల్ సత్యప్రకాష్ విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌డీఎం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా దుర్గాప్రసాద్

చర్ల: చర్ల మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాదరావును కాంగ్రెస్ పార్టీ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎల్‌డీఎం) భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్, అడ్వకేట్ శివాజీరావు మోఘే శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాదరావు పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కుటుంబాన్ని ఆదుకోవాలి

ములకలపల్లి: టేకులపల్లి మండలంలో ప్రమాదవశాత్తూ మృతిచెందిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ వెంకటేశ్ కుటుంబాన్ని ఆదుకోవాలని జీపీ వర్కర్స్ జేఏసీ నాయకులు గంటా శ్రీను, సాయిరత్న, చాక్కుల శ్రీను, వర్కా రుక్మాంగధరరావు, గద్దల మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో రాస్తారోకో చేశారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, మడకం జయ, సతీశ్, రమేశ్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

దుమ్ముగూడెం: గిరిజన చట్టలు, గిరిజనులను గౌరవించే శాసనసభ్యుడు వీరయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని పులిగుండాల సర్పంచ్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సోడె చలపతి పేర్కొన్నారు. తూరుబాక ఇసుక ర్యాంప్ విషయంలో అబద్దాలను ప్రచారం చేస్తున్న అధికార పార్టీ నాయకులు తీరు మార్చుకోవాలని ఓ ప్రకటనలో సూచించారు. కొందరు గిరిజనేతరులు ఇసుక ర్యాంపు దక్కించుకోవాలని సభ్యులను మచ్చిక చేసుకుని కార్యకలాపాలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల సమావేశంలో అధికారుల నుంచి బీఆర్ఎస్ నేత సత్యనారాయణమూర్తి పత్రాలు లాక్కున్నారని తెలిపారు.

సమగ్ర అభివృద్ధే లక్ష్యం

ములకలపల్లి: అశ్వారావుపేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని కమలాపురం శివారు 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మూడు బ్రిడ్జిలకు శనివారం భూమిపూజ చేశారు. తొలుత బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోనంపూడి అప్పారావు స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడారు. మంగలిగుట్ట వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్, మండలకేంద్రంలో సెంట్రల్ లైటింగ్, తాళ్లపాయ వద్ద కోతకుగురైన బీటీరోడ్డు రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ములకలపల్లి మండలస్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, పీఏసీఎస్ డైరెక్టర్ అనుమల సత్యనారాయణ, సర్పంచ్‌లు కారం సుధీర్, గడ్డం భవాని, సున్నం సుధాకర్, వాడె నాగరాజు, సున్నం సుశీల, బీఆర్ఎస్ నాయకులు పర్వతనేని అమర్‌నాథ్, పువ్వాల మంగపతి, శనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, బండి కొమరయ్య, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి తదితరులు పాల్గొన్నారు.

'ఈద్గా'కు వితరణ



భూమిపూజలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేటరూరల్: ఈద్గాకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం నగదు వితరణగా అందించారు. మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలో ఈద్గా వద్ద గేటు ఏర్పాటు చేసేందుకు రూ.25వేల నగదును స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి ద్వారా ముస్లిం కమిటీ బాధ్యులకు అందజేశారు. అలాగే ప్రభుత్వం ద్వారా మంజూరైన రంజాన్ తోఫాను నిరుపేదలకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి, సర్పంచ్ కొడిమి సీత, నాయకులు చిమడబోయిన వెంకటేశ్వరరావు, పుట్టా సత్యనారాయణ, సాయిల సత్యం, చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రైవేట్ సర్ఫేస్ డ్రిల్ ఉపసంహరించుకోవాలి

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియా పీకే ఓసీ–2లో సింగరేణి సంస్థ ప్రైవేట్ సర్ఫేస్ మైన్, డ్రిల్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ శనివారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. మణుగూరు కార్మికులు అంకిత భావంతో పనిచేస్తూ సంస్థ ఉన్నతికి అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. వేల కోట్ల రూపాయాల లాభాలు తీసుకురావడానికి దోహదపడుతున్న మైన్‌లో ప్రైవేటుకు అప్పగిస్తే కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సింగరేణిలో ఎక్కడ లేని విధంగా మణుగూరు ఏరియా కార్మికులు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించిన గడువుకంటే ముందుగా తీస్తూ సంస్థ లాభాల కోసం కృషి చేస్తున్నారన్నారు. ఇటువంటి తరుణంలో యాజమాన్యం అనాలోచిత నిర్ణయాల వల్ల సంస్థకు మరింత నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. ఈ నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో టీబీజీకేఎస్ ఎటువంటి ఆందోళనలు చేయడానికైనా సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, బ్రాంచ్ నాయకులు వీరభద్రయ్య ఎస్‌వీఎస్ఎన్ వర్మ, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, నాగెల్లి సాయివెంకట్‌లు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో మలేరియా సర్వే

అశ్వారావుపేటరూరల్: రహదారి సౌకర్యం లేని, దట్టమైన అటవీ ప్రాంతంలో గుట్టపైన ఉన్న వలస గొత్తికోయ గ్రామానికి శనివారం వైద్య సిబ్బంది కాలినకడన వెళ్లారు. మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీ పరిధిలో మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న పెద్దమిద్దె గ్రామానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరం కాలిబాటలో నడుచుకుంటూ వెళ్లి మలేరియా సర్వేలో భాగంగా సామూహిక రక్త నమూనాలను సేకరించారు. అలాగే మొద్దులమడ గ్రామంలో కూడా శిబిరాన్ని నిర్వహించి, రక్త నమూనాలను సేకరించి మలేరియా పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు రాందాస్ నాయక్, సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎంటీఎస్ విజయ్‌రెడ్డి, సిబ్బంది సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.



పెద్దమిద్దె గ్రామంలో రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్‌కు చెందిన బి.సందీప్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.18వేల చెక్కును శనివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యాలకు గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని, దీనివల్ల ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. అనారోగ్యాలకు గురై ఆస్పత్రుల్లో వైద్యఖర్చులకు ఇబ్బంది పడేవారు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహరావు, బీఆర్ఎస్ నాయకులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ముద్దంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన అవసరం



మొక్కలు నాటుతున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్

భద్రాచలంటౌన్: పట్టణ ప్రజలు మొక్కలు నాటి ఆకర్షణీయమైన వాతావరణం కల్పించటంతో పాటు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలుసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అన్ని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. పట్టణంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ప్రాంగణంలో మొక్కలు నాటి గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య, కామిశెట్టి కృష్ణార్జునరావు, జగదీష్, తిప్పన సిద్దులు, వెంకట నాగభూషణం, సంపత్, రంగారావు, శివ శంకర్, దేశప్ప పాల్గొన్నారు.

లెనిన్ జయంతి వేడుకలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంలో శనివారం లెనిన్ 153వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కెచ్చల కల్పన, భాస్కర్, శారధ, రాణి, శాంతి, రమణమ్మ, ఆదిత్య, అమ్ములు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: రష్యా అక్టోబర్ విప్లవ సారధిగా, మార్క్సిజాన్ని సామ్రాజ్యవాద యుగానికి వర్తింపజేసిన మార్క్సిస్టు మహపాధ్యాయుడు లెనిన్ అందరికీ తెలిసినవాడని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోగినపల్లి ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో శనివారం లెనిన్ జయంతిని ధర్మల శ్రీరాముల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించి, లెనిన్ సారథ్యంలో జరిగిన కార్మిక పోరాటాల గురించి వివరించారు. సర్పంచ్ కంగాల గోవింద్, నాయకులు కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున్, బాడిస లక్ష్మణ్‌రావు, కారం మల్లేష్ పాల్గొన్నారు.

'పోడు'కు పట్టాలు ఇవ్వాలి

దుమ్ముగూడెం: మండలంలో సాగుచేసుకుంటున్న పోడు సాగుదారులందరకీ హక్కు పత్రాలు ఇవ్వాలని, లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో కొత్తపల్లి, మారాయి గూడెం, లచ్చిగూడెం, నారాయణరావుపేట గ్రామపంచాయతీల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలు తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూముల సాగు దారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన అటవి హక్కుల గుర్తింపు చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి పట్టాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో సుమారు 7వేల కుటుంబాలు సుమారు 17 వేల ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. సర్వే చేసినప్పటికీ ఇంతవరకు పట్టాలు ఇవ్వకపోవడంలో నిర్లక్ష్యంఎంటో రాష్ట్ర ప్రభుత్వ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్,మండల కార్యదర్శి కారం పుల్లయ్య, నాయకులు సోయం నాగమణి, ప్రసాద్, సర్పంచ్ తోడం తిరుపతిరావు, ఎంపీటీసీ పెనుబలి సీతమ్మ, వీరభద్రం, సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు

కేసు నమోదు

భద్రాచలంటౌన్: గుర్తుతెలియని వ్యక్తులు ఓ వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై భద్రాచలం పట్టణం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ముదిరాజ్ బజార్‌కు చెందిన సతీష్ ఈ నెల 15న కూలీ పనికి వెళ్లగా కొందరు గుర్తి తెలియని వ్యక్తులు సతీష్‌పై దాడి చేసి తీవ్రగా గాయపరిచారు సతీష్ సోదరుడు రాజు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని కొత్త మామిళ్లవారిగూడెం గ్రామానికి చెందిన మద్దాల రాజు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై అశ్వారావుపేట నుంచి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఉన్న తిమ్మాపురం వద్ద ఎదురుగా వెళ్తున్న మరో ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో ఈ ప్రమాదంలో రాజు తలకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు గమనించి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికు తరలించారు.

పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

భద్రాచలంటౌన్: హైదరాబాద్ నగరంలోని శంషాబాద్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భద్రాచలం పట్టణంలోని సీటీ స్టైల్ జిమ్‌కు చెందిన క్రీడాకారుడు మోడెం వంశీ ప్రతిభ చాటాడు. బెంచ్‌ప్రెస్‌లో 135 కేజీల డెట్‌లిఫ్ట్‌లో 25 కేజీలు, స్కాట్‌లో 265 కేజీలు చేసి మొత్తం 635 కేజీల బరువును ఎత్తి స్ట్రాంగ్‌మెన్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లేష్, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తంతరపల్లి వసంతరావు, పట్టణంలోని క్రీడాకారులు, క్రీడా సంఘాల నాయకులు వంశీకి అభినందనలు తెలిపారు.

బీజేపీ పట్టణ కార్యదర్శిగా సత్యనారాయణ

భద్రాచలంటౌన్: భద్రాచలం మండల బీజేపీ కార్యదర్శిగా బిట్ల సత్యనారాయణను మండల కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ములిశెట్టి రామ్మోహన్ రావు, వెంకన్న, చక్రవర్తి, శ్రీనివాసరావు, ముక్తేశ్వరరావు, సుదర్శన్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

దుమ్ముగూడెం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మండల కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. గత నెలలో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల నాయకులు లంక శ్రీనివాసరావు. పిలక వెంకటరమణరెడ్డి, కనుబుద్ధి దేవా, సాంబశివరావు, అన్నె నారాయణమూర్తి, బైరెడ్డి సీతారమారావులు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని చౌకబారు ఆరోపణలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేశారని అన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐ దోమల రమేష్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కణితి రాముడు, జానిపాషా, దామెర్ల శ్రీనివాసరావు, బొల్లి శేఖర్, కుమ్మరికుంట సూర్య పాల్గొన్నారు.

క్రైస్తవుల సమావేశం

దమ్మపేట: మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో మండల క్రైస్తవ పాస్టర్ల సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో అలవల కరుణాకర్ మాట్లాడుతూ... క్రైస్తవులు అంతా ఐక్యంగా ఉండాలని హితవు పలికారు. సమాధుల దొడ్డి, కమ్యూనిటీ భవనం లేక క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పాస్టర్లకు సూచించారు. సమావేశంలో నిరీక్షణరావు, జేమ్స్, సువర్ణకుమార్, దేవయ్య, శ్యామ్‌బాబు, చంద్రం, దైవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి బస్టాండ్ కూడలి వద్ద శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు చలమల్ల శివ, కృష్ణమాచారి, డాక్టర్ బాబు, జావీద్, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

నిరసన దీక్షకు తరలిరావాలి

మణుగూరురూరల్: యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేపు ఖమ్మంలో జరగబోయే నిరుద్యోగుల నిరసన దీక్షకు నిరుద్యోగ యువత తరలిరావాలని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ కోర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేపు జరిగే నిరసన దీక్షకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యలు హాజరవుతారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నియోజవకర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఆనంద్, మండల నాయకులు శివ, మల్లేష్, నాగరాజు, లాలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: ఈ నెల 24వ తేదీన ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీకు తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యురాలు, ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి కోరారు. అశ్వారావుపేటలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిరుద్యోగ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ దీక్షలకు తరలిరావాలని కోరారు. మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముష్టిన శిరీష, నాయకులు తుమ్మా రాంబాబు, జుజ్జూరి దుర్గారావు, రాజశేఖర్, కొప్పుల శ్రీను, నల్లపు జగన్, ఆకుల శేఖర్ పాల్గొన్నారు.

దమ్మపేట: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 24వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ దీక్షను జయప్రదం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండల కేంద్రంలో తాటి వెంకటేశ్వర్లు విలేఖర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. కేసీఆర్ నిరుద్యోగులకు చేసిన హామీలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. నిరుద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరుద్యోగ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్డీ ఆవిర్భావ దినోత్సవం



సారపాకలో ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న నాయకులు

బూర్గంపాడు: లెనినిజం వెలుగులో నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం పోరాటాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎంఎల్) 54వ ఆవిర్భావ సందర్భంగా సారపాకలో పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. గోదావరి లోయ పోరాటాల నేపథ్యంలోనే ప్రతిఘటన పోరాటాలు వచ్చాయన్నారు. చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో ప్రతిఘటన పోరాటాలతో లక్షల ఎకరాల భూములను పేదలకు పంచేందుకు అండగా నిలిచామన్నారు. ఏజెన్సీ చట్టాలు, అటవీ చట్టాలు ఎంఎల్ పోరాటాలతోనే సాధ్యమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమళ్ల ఉమ, జక్కుల రాంబాబు, వైఎస్‌రెడ్డి, బర్ల రామకృష్ణ, ముత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.